ఈనాడు
epaper.eenadu.net

# విద్యార్థి అభ్యున్నతికి క్లస్టర్ కాలేజీ తోడ్పాటు

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: కలిసి కట్టుగా కృషి చేసి విద్యార్థులకు మంచి విద్యనందించాలని వక్తలు అన్నారు. సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద కళాశాలలో మంగళవారం జరిగిన క్లస్టర్ కాలేజీ మీట్ కార్యక్రమంలో జంటనగరాల నుంచి పేరొందిన పది ప్రముఖ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ విజ్జులత పాల్గొని క్లస్టర్ కాలేజీ సమావేశం ప్రాముఖ్యతను వివరించారు. రాబోవు విద్యా సంవత్సరానికి రకరకాల విద్య సంబంధమైన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సైనిక్‌పురి భారతీయ విద్యా భవన్ వైస్ ఛైర్మన్ జేఎల్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ క్లస్టర్ కాలేజీ కార్యక్రమం విద్యార్థి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం కళాశాలల ప్రతినిధుల్ని భవన్స్ కళాశాల ప్రిన్సిపల్ చౌదరి సత్కరించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ సువర్ఛల రాణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో కళాశాలల ప్రతినిధులు

Date : 12/04/2023 EditionName : TELANGANA( SECUNDERABAD )
PageNo : 03

Title: Cluster College Meeting
Date:11/04/2023.

ఈనాడు
epaper.eenadu.net

# విద్యాలయాల్లో నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి

నేరేడ్‌మెట్: విద్యా బోధనతో పాటు నైతిక విలువలకు విద్యాలయాలు ప్రాధాన్యం ఇవ్వాలని ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు సూచించారు. సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద డిగ్రీ కళాశాల వార్షికోత్సవం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభాకర్‌రావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన్స్ కళాశాల ఎన్నో మైలురాళ్లు దాటి నాణ్యమైన విద్యనందించి ప్రసిద్ధిగాంచిందన్నారు. హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ టీఎస్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తుకు మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ చౌదరి వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం పలు అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో భవన్స్ వైస్‌ఛైర్మన్ జేఎల్ఎన్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు

Date : 26/03/2023 EditionName : TELANGANA ( SECUNDERABAD ) PageNo : 03

Title: Annual Day
Date:25/03/2023.

ఈనాడు
epaper.eenadu.net

# వ్యక్తిత్వాన్ని పెంపొందించే విద్య అవసరం

**సినీ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ**

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: విద్యార్థిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యాసంస్థలదేనని సినీ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ అన్నారు. ఇందుకోసం వ్యక్తిత్వాన్ని పెంపొందించే విద్యను అందజేయాలని సూచించారు. సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్టివల్ 'భవనోత్సవ్' జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. విద్యా సంస్థలు అంటే పెద్ద భవనాలు కాదన్నారు. విద్యార్థులకు మంచి విద్యనందించే ఉపాధ్యాయులే సంస్థకు పునాదులన్నారు. డెలాయిట్ సంస్థ మాజీ ఛైర్మన్ రమేశ్ మాట్లాడుతూ.. నేటి డిజిటల్ వ్యవస్థ సమాజాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. ఉద్యోగ నియామకాల్లో వ్యక్తిత్వం, సామర్థ్యం, ప్రవర్తన ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. ఈ మూడు అంశాలు విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. విద్యార్థులు తాము ఏ రంగంలో రాణించగలమో ముందుకు తెలుసుకోవాలని సూచించారు. కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 60 అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ సరస్వతి వెల్లడించారు. భారతీయ విద్యాభవన్ వైస్ ఛైర్మన్ జేఎల్ఎన్ శాస్త్రి, ప్రిన్సిపల్ చౌదరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మోహనకృష్ణకు జ్ఞాపిక అందజేస్తున్న భారతీయ విద్యాభవన్ వైస్ ఛైర్మన్ శాస్త్రి, ప్రిన్సిపల్ చౌదరి




నృత్య ప్రదర్శనలో విద్యార్థులు

Date : 10/02/2023 EditionName : TELANGANA( SECUNDERABAD ) PageNo : 03

Title: National-Level Techno-Cultural Fest
Date:10/02/2023.